AIDS info net www.aidsinfonet.org

SAATHII
Solidarity and Action Against The HIV Infection in India

# హెచ్.ఐ.వి మరియు మూత్రపిండ వ్యాధి

# (HIV AND KIDNEY DISEASE)

Fact Sheet No. - 204

**హెచ్.ఐ.వి. రోగులు మూత్రపిండాలకు సంబంధించిన జాగ్రత్తలు ఎలా తీసుకోవాలి?**

హెచ్.ఐ.వి. జబ్బులు వలన మూత్రపిండాలు పాడుయ్యే అవకాశం ఉంది. మధుమేహం లేదా రక్తపోటు వలన కూడా మూత్రపిండాలకు సంబంధిత జబ్బులు వస్తాయి హెచ్.ఐ.వికి సంబంధించి కలుగు మూత్ర పిండ వ్యాధులను హెచ్.ఐ.వి. వ్యాధికి సంబంధిత మూత్రపిండవ్యాధి అంటారు. హెచ్.ఐ.వి. వ్యాధికి తీసుకునే మందులవలన కూడా ఈ మూత్రపిండ జబ్బులు వస్తాయి. ఈ మూత్రపిండ వ్యాధి వలన కీలకమైన మూత్రపిండ సమస్యలు లేదా పూర్తిగా మూత్రపిండాలు పని చేయక పోవడం జరుగుతుంది. దీని వలన డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడి చేయవలసి వస్తుంది.

కొంత కాలం నుండి మూత్రపిండంకు సంబంధించిన వ్యాధుల సంఖ్య కొత్త హెచ్.ఐ.వి. మందుల వాడకం వలన తగ్గినది. కాని 30% హెచ్.ఐ.వి. రోగులలో మూత్రపిండ సబంధిత వ్యాధి తప్పనిసరిగా ఉంటుంది. ఈ మూత్రపిండ వ్యాధి ఎక్కువ అయినప్పుడు గుండెకి మరియు ఎముకలకు సంబంధిత సమస్యలు వస్తాయి.

మంచిగా ఉన్న మూత్రపిండాలపని ఏమంటే?

మూత్రపిండాలు మనం తిన్న ఆహారంలోని అవసరం లేని పదార్ధాలను వేరు చేస్తాయి. అవసరమైన పదార్ధాలను మళ్ళీ మనశరీరానికి ఉపయోగించి మూత్రమును విసర్జిస్తాయి. ఒక్కో మూత్రపిండంలో కోట్లు కొలదీ కణాలు ఉంటాయి. వీటిని నెఫ్రాన్సు అంటారు ఇవి ఆహారంలోని నిరుపయోగ పదార్ధమును వేరు చేస్తాయి.

❖ రక్తపోటును సమతుల్యంగా ఉంచుతాయి.

❖ రక్తంలోని కెమికల్స్‌ను సమతుల్యంగా ఉంచుతాయి.

**మనం మన మూత్రపిండాలకు గల సమస్యలను ఎలా గుర్తిస్తారు?**

మన దురదృష్టం ఏమంటే మూత్రపిండాలు చాలా వరకూ పాడైనప్పుడే మనకు తెలుస్తుంది. ముఖము లేదా కాళ్ళ వాపులు వస్తాయి లేదా మూత్ర విసర్జన సమస్యగా మారుతుంది.

నిశత్తువ లేదా ఆకలి తక్కువ అవటం లాంటి ఇతర వ్యాధి లక్షణాలు కూడా వస్తాయి. దీని వలన ఎలాంటి వ్యాధి అనేది పోల్చుకోలేము ఈ సమయంలో మీ వైద్యుడు మూత్రపిండాల పనిచేసే విధానంను పరిశీలించాలి మూత్రపిండాలను పరిశీలించుటకు మూత్రపరీక్షలు చేస్తారు. ఈ పరీక్షలో మూత్రంలో కొద్ది శాతం అయినా ప్రోటీన్లు కనిపించింది. అంటే మూత్రపిండాల సమస్య ఉన్నట్లే చాలా మంది హెచ్.ఐ.వి రోగుల మూత్రంలో ఎక్కువ శాతం ప్రోటీన్లు ఉంటాయి. అది మూత్రపిండంకి సంబంధించిన సమస్యగా గుర్తించాలి.

రక్తంలోని నైట్రోజన్ శాతంను పరీక్షించుట మరియు రక్తంలోని క్రియాటిన్ నైట్రోజను అను పదర్ధాము విడుదల అవుతుంది. మూత్ర పిండములు ఈ రక్తంలోని యూరీ నైట్రోజన్‌ను తీసివేస్తాయి.

ఎక్కువగా ప్రోటీన్లు ఉన్న ఆహారం తినుట వలన గాని శరీరంలో నీటి శాతం తగ్గినప్పుడు లేదా, గుండె లేదా మూత్రపిండములు పనిచేయనప్పుడు రక్తంలో బియు.ఎన్.శాతం పెరిగిపోతుంది. ఇటువంటి

పరిస్థితిలో మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధి వుందేమో పరిశీలించాలి.

**క్రియాటిన్ :** శరీరంలోని కండరాలు కరుగుట వలన క్రియాటిను విడుదల అవుతుంది. రక్తంలోని క్రియాటిను శాతం మూత్రపిండాల పనితీరును తెలుపుతుంది. రక్తంలో క్రియాటిను ఎక్కువగా ఉండటం అంటే మూత్రపిండాలు సరిగ్గా పనిచేయుట లేదు అని అర్థం. వైద్యులు మూత్రపిండాల పనితీరును తెలుసుకొనేందుకు రక్తంలోని క్రియాటిన్ శాతం పరిశీలిస్తారు.

గ్రోమెరుల్లార్ ఫిల్టరేషన్ శాతం (జి.ఫ్.ఆర్) ఏ విధం అయిన మూత్రపిండాల సమస్యలేని వారిలో జి.ఫ్.ఆర్ శాతం తగ్గుతుంది. ఈ శాతం 15 కన్నా తక్కువగా ఉన్నప్పుడు మూత్రపిండాల మార్పిడి చేయాల్సి ఉంటుంది.

సాధారణంగా ప్రోటీన్ల శాతం తెలిపే మూత్ర పరీక్షలు ద్వారా మూత్రపిండాలకు సంబం ధించిన సమస్యలను తెలుసుకోవచ్చు. హెచ్.ఐ.వి రోగులు ఈ పరీక్షను సంవత్సరానికి ఒక్కసారి తప్పనిసరిగా చేయించుకోవాలి.

మూత్రపిండాల సమస్యలు రావటానికి గల అనేక కారణాలు:

1. చక్కర వ్యాధి ఉన్న వ్యక్తులకు
2. రక్తపోటు ఉన్నవారికి
3. వృద్ధులకు
4. సీడీ4 సంఖ్య తక్కువగా ఉన్నవారికి
5. ఎక్కువ వైరల్ లోడు ఉన్నవారికి
6. హెపిటేటిస్ బి / సి ఉన్నవారికి

హెచ్.ఐ.వి రోగులలో రక్తపోటు మరియు చక్కర వ్యాధి వుందో లేదో తెలుసుకొనుటకు పరీక్షలు చెయ్యాలి. ఉంటే చక్కర వ్యాధి మరియు రక్తపోటును అదుపులో ఉంచుటకు ఏ ప్రయత్నం చేయాలి.

**హెచ్.ఐ.వి మందులు, మూత్రపిండం మీద వాటి ప్రభావం:**

హెచ్.ఐ.వి. జబ్బుకు వాడుమందులు మూత్రపిండాల మీద అధిక ప్రభావం చూపుతాయి. హెచ్.ఐ.వి కి వాడు అంటిరెట్రొ వైరల్ మందులు అధిక ప్రభావం చూపిస్తుంది.

మూత్రపిండం సమస్య ఉన్న రోగులకు ఇచ్చే మందులను తప్పని సరిగా తగ్గించాలి. రక్తంలోని నిరుపయోగమైన మందులను తొలగించుటకు మూత్రపిండాలు సహకరిస్తాయి. కనుక ఆ మందు ప్రభావం వాటి మీద చాలా పడుతుంది అందువలన ఆ మందులను తగ్గించాలి.

**దయాలసిస్ మరియు మూత్రపిండ మార్పిడి:**

చాలా మంది హెచ్.ఐ.వి రోగులు దయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడి చేయించుకుంటున్నారు. సిడి4 సంఖ్య 200కు పైగా ఉండి యరియు వైరల్ లోడు తక్కువగా ఉన్న రోగులకు మాత్రమే మూత్రపిండ మార్పిడి చేస్తారు. దీని వలన ఏ ఇతర సమస్యలు ఎక్కువగా ఉండవు.

చాలా మంది హెచ్.ఐ.వి రోగులు దయాలసిస్ లేదా మూత్రపిండాలు మార్పిడి చేయించుకుంటు న్నారు. సిడి4 సంఖ్య 200 కు పైగా ఉండి మరియు వైరల్ లోడు తక్కువగా ఉన్న రోగులకు మాత్రమే మూత్రపిండ మార్పిడి చేస్తారు. దీని వలన ఏ ఇతర సమస్యలు ఎక్కువగా ఉండవు.

**ముగింపు సమాచారం:** హెచ్.ఐ.వి. రోగులకు వచ్చే మూత్రపిండ సమస్యలు చాలా క్లిష్టంగా మారే అవకాశం ఎక్కువగా ఉంది. మూత్రపిండాల సమస్య ఉన్న వ్యక్తులు తీసుకునే మందులను చాలా వరకు తగ్గించాలి.

మూత్రపిండాల సమస్య వచ్చినప్పుడు జబ్బుకి సంబంధించిన ఇతర రోగ కోణాలు ఏవీ తొందరగా కనపడవు. కనుక హెచ్.ఐ.వి. రోగులు మూత్ర పరీక్షలు తరచుగా చేయించుకుంటూ ఉండాలి సమస్య ఉందా లేదా తెలుసుకోవాలి.